


షణ్ముఖ
RNI : APTEL / 2023 / 89152
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక





సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 6 మార్చి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-


- ఇక తెలంగాణలో ఆమె చెప్పిందే రూల్
- అనుబంధ సంఘాల ఛైర్మన్లు, అధ్యక్షులతో భేటీ
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగే సమీక్షలకు.. ఆయా పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీలు, ఇతర ముఖ్యనేతలందరూ రావాలని ఇప్పటికే ఆహ్వానాలు
- పదేళ్లు పార్టీలో ఉన్నవారి లిస్ట్ కోరిన ఇన్‌చార్జ్ మీనాక్షి. మొదటి నుంచి పార్టీలో ఉన్నవారికే ప్రాధాన్యత

# మీనాక్షి మార్క్





*తెలంగాణ ఏఐసీసీ ఇంఛార్జ్‌గా మీనాక్షి నటరాజన్ ఇటీవల బాధ్యతలు తీసుకున్న విషయం తెలిసిందే. గాంధీభవన్‌లో అనుబంధ సంఘాల ఛైర్మన్లు, అధ్యక్షులతో ఇవాళ ఆమె భేటీ అయ్యారు. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ భేటీ జరిగింది. భేటీలో రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితులు, ముఖ్యమైన అంశాల గురించి మీనాక్షి నటరాజన్ పార్టీ నేతలతో చర్చించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నేతలు తమ పనితీరు నివేదకలను ఏఐసీ?సీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ కి సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పార్టీ నేతలకు మీనాక్షి నటరాజన్ దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ పార్టీ నేతలు ఎలాంటి నివేదికలు ఇవ్వకపోయినా ఎవరి పనితీరు ఏంటి అని..? తనకు తెలుసునని చెప్పారు. పని చేస్తుంది ఎవరు..? యాక్టింగ్ చేస్తుంది ఎవరు..? అనేది కూడా తనకు తెలుసని అన్నారు. కీలక నేతలు పార్టీ కోసం సమయం ఇవ్వాలని మీనాక్షి నటరాజన్ ఆదేశాలు జారీ చేశారు.పార్టీలో ఏం నడుస్తున్నా.. అంతర్గత విషయాలు బయట చర్చ చేయొద్దని హెచ్చరించారు.*

హైదరాబాద్

ఏఐసీసీ కొత్త ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. పార్టీ పనితీరుపై సమీక్షలు నిర్వహించనున్నారు. ఒక్కో లోక్‌సభ నియోజకవర్గ స్థాయిలో పార్టీ పనితీరును తెలుసుకునేందుకు గాంధీభవన్‌లో 4వ తేదీ నుంచి సమీక్షలు నిర్వహించారు. తొలుత మంగళవారం మెదక్, మల్కాజిగిరి పూర్తి చేయగా రెండో రోజు బుధవారం కరీంనగర్, ఆదిలాబాద్ లోక్‌సభ నియోజకవర్గాల నేతలందరితో సమీక్షించారు. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగే సమీక్షలకు.. ఆయా పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలోని - మిగతా3లో

## చంద్రబాబు మనుషులే రాష్ట్రాన్ని పాలిస్తున్నారు

- రేవంత్ రెడ్డికి చంద్రబాబును ప్రశ్నించే దమ్ము లేదు
- చంద్రబాబు చేతికింది మనుషులను తెలంగాణ సలహాదారుగా నియమించారు
- ఏపీకి పని చేసిన వ్యక్తిని తెలంగాణకు నియమిస్తే న్యాయం ఎలా జరుగుతుందని ప్రశ్న
- కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ వరప్రదాయిని అన్న హరీశ్ రావు
- కాళేశ్వరం ప్రాజెక్టు కుంగితే రంగనాయకసాగర్‌లోకి నీరు ఎలా వచ్చిందని ప్రశ్న



సిద్దిపేట

చంద్రబాబునాయుడి చేతికింది మనుషులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు తెలంగాణ రాష్ట్ర నీటి సలహాదారులుగా నియమించారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. 2014 నుండి 2019 వరకు చంద్రబాబు ఏపీ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆ రాష్ట్రానికి నీటి పారుదల కార్యదర్శిగా ఉన్న వ్యక్తిని ఈరోజు తెలంగాణకు సలహాదారుగా నియమిస్తే మనకు న్యాయం ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. ఆయన సిద్దిపేట నియోజకవర్గం చిన్నకోడూరు మండలం చంద్లపూర్‌లోని రంగనాయకసాగర్ ప్రాజెక్టును పరిశీలించారు. - మిగతా3లో



## రాహుల్ గాంధీకి కోర్టు రూ.200 జరిమానా..

- స్వాతంత్ర్య సమరయోధుడు వీర్‌సావర్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను రాహుల్‌పై పరువు నష్టం దావా కేసు
- లక్నోలోని అడిషనల్ చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ముందు హాజరు కావాల్సి ఉంది.
- కానీ రాహుల్ కోర్టు విచారణకు గైర్హాజరయ్యారు.
- ఏప్రిల్ 14న కోర్టు విచారణకు తప్పని సరిగా హాజరు కావాల్సిందేనని ఆదేశాలు

## ప్రతిపక్షం కమలమేనా?

- బీజేపీకి అంతర్గతంగా బీఆర్ఎస్ మద్దతు ఇచ్చినట్టేనా?
- బీఆర్ఎస్ కోట క్రమంగా బద్దలువుతున్నట్లేనా?
- కరీంనగర్ టీచర్స్ ఎమ్మెల్సీల్లో బీజేపీ మద్దతుదారు మల్క కొమరయ్య గెలిచారు.
- ఎమ్మెల్సీ ఎన్నికల ముందు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బీఆర్ఎస్ కీలక నేతలు సమావేశాలు నిర్వహించారు
- తమ ఓటు బ్యాంకు ఈసారి బీజేపీకి వేయాలని సంకేతాలు ఇచ్చారనే వాదనలు సైతం లేకపోలేదు
- ఈ క్రమంలో బీజేపీ గెలిచిందని మరోవైపు వినిపిస్తున్నమాట.




హైదరాబాద్

తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏం జరిగింది? రాబోయే రోజుల్లో రాజకీయ పరిణామాలు ఏ విధంగా ఉండబోతున్నాయి? బీజేపీకి అంతర్గతంగా బీఆర్ఎస్ మద్దతు ఇచ్చినట్టేనా? ఈ ఎన్నికల్లో బోర్లా పడిందెవరు? బీఆర్ఎస్ కోట క్రమంగా బద్దలువుతున్నట్లేనా? అవుననే సంకేతాలు ఆ పార్టీ నేతల నుంచి బలంగా వినిపిస్తున్నాయి. తెలంగాణలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు దాదాపుగా వెలువడ్డాయి. కరీంనగర్ టీచర్స్ ఎమ్మెల్సీల్లో బీజేపీ మద్దతుదారు మల్క కొమరయ్య గెలిచారు. దీంతో ఆ పార్టీ నేతలు ఫుల్‌ఖుషీగా ఉన్నారు. బీజేపీ గెలుపు తర్వాత మీడియా - మిగతా3లో

## మళ్లీ వార్తల్లోకి బోఫోర్స్ కేసు

- కుంభకోణం రూ.64 కోట్లు..
- దర్యాప్తుకు రూ.250 కోట్లు..
- బోఫోర్స్ లంచం కుంభకోణం దర్యాప్తులో ఇది కొత్త మలుపు
- దర్యాప్తు పునఃప్రారంభించేందుకు సీబీఐ రంగం సిద్ధం
- తాజాగా, మైఖేల్ హెర్ష్‌మన్ నుంచి సాక్ష్యం సేకరించేందుకు కీలక ముందడుగు



## మంత్రి కొండా సురేఖపై సోనియా గాంధీ ప్రశంసలు

- కొండా సురేఖకు సోనియా గాంధీ లేఖ..
- 42 ఏళ్ల తర్వాత ప్రత్యేక సురేఖ ప్రత్యేక చొరవతో కాళేశ్వరం ఆలయంలో మహా కుంభాభిషేకం
- మహా కుంభాభిషేకం ఘనంగా నిర్వహించడం హర్షణీయంటూ మంత్రికి సోనియా లేఖ
- తనకు త్రివేణి సంగమం పవిత్ర జలాలను, ప్రసాదాన్ని పంపించినందుకు ధన్యవాదాలు



# హిందూ సమాజమంతా కాంగ్రెస్‌కు ఇచ్చిన "రంజాన్" గిఫ్ట్ ఈ తీర్పు



## బీజేపీ కార్యకర్తల పోరాటాలకు హ్యాట్సాఫ్....
## ఓటరు మహాశయులకు శిరస్సు వంచి వందనాలు
## డబ్బులు పంచి గెలవాలని కాంగ్రెస్ చెంప చెళ్లుమన్పించారు
## నోట్లు పంచినోళ్ల గూగుల్ పే లెక్కలన్నీ తీస్తాం....ఎవరినీ వదిలిపెట్టబోం
## కాంగ్రెస్ పై యుద్ధ భేరీ మోగిస్తున్నాం
## దమ్ముంటే తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించండి
## ఇకపై ఏ ఎన్నికలు జరిగినా గెలుపు బీజేపీదే
## కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్....
## గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గెలుపుతో అంబరాన్నింటిన సంబురాలు
## కార్యకర్తలతో కలిసి సంబురాలు చేసుకున్న సంజయ్

**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు మార్చి 05** తెలంగాణలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల "ఛాంపియన్ ట్రోఫీ"లో బీజేపీ విజయం సాధించిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఒక వర్గానికి కొమ్ము కాస్తున్న కాంగ్రెస్ కు ఎమ్మెల్సీ ఎన్నికల తీర్పు గుణపాఠమన్నారు. ముస్లింలంతా ఏకమై బీజేపీని ఓడించాలని చూస్తే హిందూ సమాజమంతా కాంగ్రెస్ ను ఓడించి ఆ పార్టీకి "రంజాన్" గిఫ్ట్ ఇచ్చారని పేర్కొన్నారు. బీజేపీ కార్యకర్తల పోరాటాలకు హ్యాట్సాఫ్ చెప్పిన బండి సంజయ్ బీజేపీకి అండగా నిలిచిన ఓటరు మహాశయులకు శిరస్సు వంచి వందనాలు తెలిపారు. డబ్బులు పంచి గెలవాలని కాంగ్రెస్ అభ్యర్థి చెంప చెళ్లుమన్పించారని చెప్పారు. నోట్లు పంచిన వారిని వదిలిపెట్టబోమని, గూగుల్ పే వివరాల లెక్కలు తీస్తున్నామని తెలిపారు.

కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్-మెదక్ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి చిన్న మైల్ అంజిరెడ్డి విజయం సాధించిన అనంతరం మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, పార్టీ రాష్ట్ర కోశాధికారి శాంతి కుమార్, జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణా రెడ్డి, మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, మాజీ మేయర్ సునీల్ రావు తదితరులతో కలిసి బండి సంజయ్ "విక్టరీ" గుర్తును చూపిస్తూ సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ బండి సంజయ్ ఏమన్నారంటే....

బీజేపీ విజయానికి అహర్నిశలు పనిచేసిన కార్యకర్తలందరికీ హ్యాట్సాఫ్. టీచర్స్, గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులకు ఓట్లేసి గెలిపించిన ఓటర్లకు శిరస్సు వంచి వందనాలు చెబుతున్నా. కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇది నాలుగో విజయం. 8 మంది ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేలతో పాటు నిన్న టీచర్స్ ఎమ్మెల్సీ, ఇయ్యాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ సీటు సాధించాం.

నరేంద్రమోదీ నీతి, నిజాయితీ పాలనను, తెలంగాణకు కేంద్రం కేటాయించిన నిధులను గుర్తించడంతో పాటు కార్యకర్తలు చేసిన పోరాటాలను గుర్తు చేసుకుని అద్భుతమైన విజయాన్ని అందించినందుకు చాలా సంతోషంగా ఉంది.

మా కార్యకర్తలు టీచర్లు, నిరుద్యోగులు, ప్రజల పక్షాన చేసిన పోరాటాలను గుర్తు చేశాం. లాఠీ దెబ్బలను, జైలుకు వెళ్లిన సంఘటనలను గుర్తు చేసినం. మోదీ ప్రభుత్వం ఉద్యోగులకు రూ.12 లక్షల వరకు పన్ను రాయితీ ఇవ్వడంతోపాటు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసింది. అవన్నీ గుర్తు చేసినం. మా పక్షాన నిలబడ్డందుకు అనందంగా ఉంది. మొన్న ఛాంపియన్ ట్రోఫి లో ఇండియా గెలిచింది. ఆరోజు, ఈరోజు అదే చెప్పిన. మాది ఇండియా టీం. విజయం సాధించి తీరుతామని చెప్పినం. వాళ్లు డబ్బు సంచులు పంచారు. మేం ఓటర్లను నమ్ముకున్నాం. నోట్ల సంచులు ఓడిపోయాయి. ఓటర్లే గెలిచారు. ఈవీఎంలను మేనేజ్ చేసి బీజేపీ గెలుస్తుందని పదేపదే దుష్ప్రచారం చేసిన రాహుల్ గాంధీకి నేను సవాల్ విసురుతున్నా... ఈవీఎంల ద్వారా మాత్రమే కాదు... ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిర్వహించిన బ్యాలెట్ పేపర్ ద్వారా కూడా బీజేపీయే గెలిచింది. దీనికేం సమాధానం చెబుతారు.

బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్, బిఆర్ఎస్ కుట్రలు చేసినా, డబ్బు సంచులను పంచినా ఓటుకు రూ.5 వేల చొప్పున పంచినా వారి కుట్రలు ఫలించలేదు. మేం నయాపైసా ఖర్చు చేయలేదు. మా కార్యకర్తలే ఇంటింటికీ తిరిగారు. వారి కష్టం, మోదీ పాలన, అమ్మవారి దయవల్లే ఈరోజే మాకు అనుకూలంగా తీర్పు ఇచ్చారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ చెంప చెళ్లు మన్పించారు.

వాస్తవానికి బీఎస్పీ అభ్యర్థి 2వ స్థానానికి వస్తారని భావించాం. ఎప్పుడైతే బిఆర్ఎస్ పార్టీ నేతలు ఆయనకు మద్దతిచ్చి, పైసలిచ్చిందో... అవన్నీ గమనించిన ప్రజలు ఆ అభ్యర్థిని 3వ స్థానానికి పరిమితం చేశారు.

మార్పు కోరుతున్న ప్రజలకు బీజేపీ దిక్సూచి లా కన్పించింది. ఇకపై ఏ ఎన్నికలు జరిగినా విజయపరంపర బీజేపీదే. రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ గెలపు బీజేపీదే. ఎందుకంటే రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల అభివృద్ధి కి నిధులిస్తోంది కేంద్ర ప్రభుత్వమే. సొమ్ము కేంద్రానిదైతే.. సోకు రాష్ట్ర ప్రభుత్వం చేసుకుంటోంది. ప్రజలు ఇవన్నీ గమనిస్తున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధమైనరు. మా పోరాటాలు, జైళు ,, తిన్న లాఠీ దెబ్బలను గుర్తు చేసుకున్నరు. మా కార్యకర్తల తలలు పగిలి రక్తం చిందించిన సంఘటనలను, త్యాగాలను గుర్తు చేసుకుని ఓటరు మహాశయులు ఓటేసి ఆశీర్వదించారు.

వారి నమ్మకాన్ని నిలబెడతాం. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలపై బీజేపీ యుద్ధం చేసేందుకు సిద్ధమవుతున్నం. ఇకనైనా కాంగ్రెస్ దిగి రావాలి. రాష్ట్రంలోని 42 అసెంబ్లీ నియోజకవర్గాల ఓటర్లు రాష్ట్ర ప్రభుత్వ పాలనపై వ్యతిరేకత వ్యక్తం చేస్తూ తీర్పు ఇచ్చారు. వెంటనే 6 గ్యారెంటీ లను అమలు చేయాలి. అట్లాగే 2 లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తి చేయాలి. ఇచ్చిన మాట మేరకు రూ.4 వేల నిరుద్యోగ భ్రుతి ఇవ్వాలి. అట్లాగే ఉద్యోగ, ఉపాధ్యాయులకు పీఆర్సీని అమలు చేయాలి. 5 పెండింగ్ డీఏలు, రిటైర్డ్ మెంట్ బెన్ ఫిట్స్, జీపీఎఫ్ బకాయిలను వెంటనే చెల్లించాలి. వీరితోపాటు రైతులకు, మహిళలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలి.

### డబ్బుల పంపిణీపై అడిగిన ప్రశ్నకు....

బీజేపీ ఎక్కడైనా పైసలు పంచిందా.. మీరే చెప్పండి. కొందరు గూగుల్ పే, ఫోన్ పే ద్వారా విచ్చలవిడిగా డబ్బులు పంచారు. ఓటుకు రూ.5 వేల దాకా యూపీఐ ద్వారా పంపిణీ చేశారు. అవన్నీ బయటకు తీస్తాం. అడ్డగోలుగా సంపాదించిన సొమ్మును పంచి ఎన్నికల్లో అడ్డదారుల్లో గెలుద్దామనుకున్నారు. ఎవరినీ వదిలిపెట్టబోం. రాజకీయాలను కలుషితం చేసే వాళ్లను వదిలిపెట్టబోం. నిజాయితీగా కష్టపడే కార్యకర్తల పోరాటాలను, త్యాగాలకు విలువ లేకుండా చేస్తామంటే చూస్తూ ఊరు కునే ప్రసక్తే లేదు. తెలంగాణ ఆదాయంలో హైదరాబాద్ వాటా అధికం. కానీ వెనుకబడ్డ ఆదిలాబాద్ లో నిధులు ఎక్కువ ఖర్చు చేస్తోంది. దీనినేమంటారు? అట్లాగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు వ్యతిరేకంగా బీసీ సమాజం, హిందూ సమాజం ఓట్లేసి గెలిపించింది. ఒక వర్గానికి కొమ్ము కాస్తున్న కాంగ్రెస్ పార్టీ యావత్ హిందూ సమాజం ఈ తీర్పు ద్వారా "రంజాన్" గిఫ్ట్ ఇచ్చింది. పండుగ చేసుకోమని చెప్పింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీని, బండి సంజయ్ ను ఓడించేందుకు ముస్లిం సంఘాలన్నీ ఏకమై 'బండి సంజయ్ కు గుణపాఠం చెబుదాం. అందరూ ఏకమై బీజేపీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ కు ఓటేయాలని పిలుపినిచ్చింది. చివరకు ఏమైంది? వాళ్లంతా ఒకటైతే... హిందూ సమాజం కూడా ఏకమై బీజేపీ పక్షాన నిలిచింది. ఇప్పుడు కాంగ్రెస్ కు సవాల్ విసురుతున్నా... ప్రజలంతా కాంగ్రెస్ పక్షాన ఉన్నారని భావిస్తే... తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి. దమ్ముంటే వెంటనే ఎన్నికలు జరపాలి. బీజేపీ దమ్మేందో చూపిస్తాం.









## పాఠశాల వార్షికోత్సవ

# వేడుకల్లో పాల్గొన్న ఎంపీ ఈటెల రాజేందర్

**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి మార్చి 05:** ఉప్పల్ నియోజకవర్గంలోని మౌలాలి ఏఆమ్ఆర్ ప్లానెట్ లో జరిగిన ఇండో అమెరికన్ స్కూల్ 25వ వార్షికోత్సవం వేడుకల్లో ముఖ్య అతిథిగా మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ తో కలిసి పాల్గొన్న భారాస రాష్ట్ర నాయకులు మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య ఈ సందర్భంగా పలువురు ముఖ్య అతిధులు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలన్నారు. ప్రతీ ఏడాది పాఠశాలల్లో నిర్వహించే వార్షికోత్సవాలు బడి పట్ల విద్యార్థుల్లో నమ్మకం, విశ్వాసాన్ని నింపుతాయన్నారు. పాఠశాలల్లో చదువుతున్న ఉపాధ్యాయుల కృషి తల్లిదండ్రుల తోడ్పాటు ఉంటే అద్భుతాలను సృష్టిస్తారు అని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు ప్రతిరోజు కొంత సమయం కేటాయించి వారితో విద్యాపరమైన సామాజిక అంశాలపై చర్చించడం ద్వారా వారిలో భయం పోతుందన్నారు. ఇలాంటి వేడుకలు స్కూల్ యాజమాన్యం నిర్వహించడం ద్వారా విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా,ఉల్లాసంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఎంపీ ఈటెల రాజేందర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జాస్మిన్ మేకల కరస్పాండెంట్ మనోహర్ మేకల స్కూలు యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




## నియోజకవర్గాన్ని

# ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్






**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి మార్చి 05:** 125 - గాజుల రామారం డివిజన్ సుభాష్ చంద్రబోస్ నగర్ లో దాదాపు 11 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులను కల్పించేందుకు గత పది సంవత్సరాల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి పరిచామని, అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, రానున్న రోజుల్లో కూడా నియోజకవర్గాన్ని మరింత వేగంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. గత ఎన్నికల్లో రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో హ్యాట్రిక్ విజయాన్ని అందించిన కుత్బుల్లాపూర్ ప్రజలకు ఎల్ల వేళలా రుణపడి ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, చెట్ల వెంకటేష్, సమ్మయ్య యాదవ్, చిన్న చౌదరి, బోయిని మహేష్, ఇమ్రాన్ బేగ్, హమీద్, శివ నాయక్, ఆసిఫ్, ప్రసాద్, సుభాష్ చంద్రబోస్ నగర్ అధ్యక్షులు పత్తి శ్రీనివాస్, కాలనీవాసులు సౌండ్ శేఖర్, చంద్రశేఖర్ గౌడ్, సాయి చంద్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు





**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి మార్చి 05** ఎల్లారెడ్డి పేట మండల వెంకటాపూర్ హనుమాన్ ఆలయం సమీపం లోని మూల మలుపు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో రాగట్లపల్లి గ్రామానికి చెందిన చెరుకు బాలమల్లుకు తీవ్ర గాయాలు అయ్యాయి బైక్ పై వెళుతున్న బాల మల్లు బైక్ అదుపు తప్పి క్రింద పడటంతో తీవ్రంగా గాయ పడ్డారు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ బాలమల్లును 108 వాహనంలో ఆసుపత్రికి తరలించారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కల్వకుంట్ల సుజిత్ రావు



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ మండల ప్రతినిధి మార్చి 05:** మల్లాపూర్ మండలంలోని కొత్త దాంరాజ్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బద్దం శంకర్ రెడ్డి కుమారుడు గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా బుదవారం రోజున టీ పీసీసీ డెలిగేట్ సభ్యులు కల్వకుంట్ల సుజిత్ రావు మృతుని స్వగృహంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనతో పాటు మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, టీ పీసీసీ ఫిషర్ మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, మామిడి రాజశేఖర్ రెడ్డి,బద్దం సుధాకర్ రెడ్డి,లోక ప్రతాప్ రెడ్డి,కాటి పెల్లి మోహన్ రెడ్డి, సింగిరెడ్డి రాంరెడ్డి, బద్దం శ్రీనివాస్ రెడ్డి,గడ్డం రాజేందర్ ,ఇప్పపెల్లి గణేష్,గోపిడి నరేష్, సింగరపు అశోక్,మొగిలి రాజేందర్,బైండ్ల శ్రీకాంత్ తదితరులు ఉన్నారు

## గొల్లపల్లి లో సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు





**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి మార్చి 5:** రైతుల పంటలు ఎండి పోకుండా మిడ్ మానేరు నుండి మల్కపేట రిజర్వాయర్ కు దాని నుండి 9 వ ప్యాకేజి కెనాల్ ద్వారా సింగ సముద్రంకు సాగు నీటిని విడుదల చేయడం పట్ల రాచర్ల గొల్లపల్లి లో కాంగ్రెస్ పార్టీ నేతలు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ల ఫోటోలకు క్షీరాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, జిల్లా కార్యదర్శి వంగ గిరిధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మెండే శ్రీను,చెన్ని బాబు, బుగ్గ కృష్ణమూర్తి, ఎస్కే సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి గెలుపు తో బీజేపీ పార్టీ సంబురాలు





**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ మండల ప్రతినిధి మార్చి 05:** ఉమ్మడి కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ గా బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి గెలుపు సందర్భంగా మండలం లోని వెంపల్లి, వెంకట్రావు పేట్ గ్రామం లోని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబురాలు ఘనంగా జరుపుకున్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు బైన ప్రశాంత్, బీజేపీ మండల ఉపాధ్యక్షుడు దివాకర్ రెడ్డి, బిజెవైఎం మండల ఉపాధ్యక్షుడు ఆకుల సతీష్, ఎస్టీ మోర్చా అధ్యక్షుడు రాజేందర్ నాయక్,పన్నాల శ్రీనివాస్, శ్రీహరి, శక్తి కేంద్రాల ఇంచార్జి, వేముల నరేష్, నలిమేల ప్రసాద్,నరేందర్, అర్విందర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి మార్చి 05:** ఉప్పల్ నియోజకవర్గం సోనియా గాంధీ నగర్ ఫేస్-3 అధ్యక్షులు కనకయ్య ఆధ్వర్యంలో క్రిష్ణా రెడ్డి నగర్ కమాన్, కుషాయిగూడ లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రోజు రోజుకూ ఎండ పెరిగిపోతున్నదని నిత్యం పరిసర ప్రాంతాల నుంచి వివిధ పనుల కోసం ప్రజలు వస్తుంటారని,వారి దాహార్తిని తీర్చడానికి ఇలాంటి చలి వేంద్రాలు ఎంతగానో ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. చలి వేంద్రాన్ని ఏర్పాటు అభినందనీయమని, బాట సారుల దాహార్తిని తీర్చేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ లో క్రయ విక్రయాలు లేక వెల వెల పోతున్న రిజిస్ట్రేషన్ కార్యాలయం





**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి మార్చి 05:** ఎల్ ఆర్ ఎస్ ఉంటేనే రిజిస్ట్రేషన్ జరుగుతుందని ఆన్ లైన్ లో చూపించడం వలన రిజిస్ట్రేషన్ లు జరుగక వెల వెల పోతున్న రిజిస్ట్రేషన్ కార్యాలయం ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తు చేసుకొని 75 శాతం డబ్బులు కట్టి ఉంటేనే రిజిస్ట్రేషన్ లు జరుగుతాయిని ఆన్ లైన్ లో చూపిస్తుంది తద్వార క్రయ విక్రయ దారులు అయోమయంలో పడ్డారు. ఒకవేళ కొనుగోలు చేసిన ప్లాటు ఏ ఫ్టి యల్ ఉందా, బఫర్ జోన్ లో ఉందా, కాలువలో ఉందా కూడ తెలియదు ఒకవేళ కొన్న తదుపరి ప్రోసీడింగ్ ఆర్డర్ రానిచో విక్రయదారుడు నగదు తిరిగి ఇస్తాడని చాలామంది అనుమాన పడుతున్నారు కావున ఇట్టి విషయమై సంబంధిత జిహెచ్ఎంసి అధికారులు ప్రజలకు స్పష్టమైన హామీ ఇచ్చినచో రిజిస్ట్రేషన్లు జరిగే అవకాశం ఉంది లేనిచో క్రయవిక్రయాలు పడిపోయే అవకాశం ఉన్నందున తక్షణమే స్పష్టమైన హామీ ఇవ్వాలని వినియోగదారులు కోరుకుంటున్నారు.

## విద్యార్థిని ఎలుగం భార్గవి కి లాప్ టాప్ అందజేసిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్



**షణ్ముఖ వెలుగు కమలా పూర్ మండల ప్రతినిధి మార్చి 05:** కమలా పూర్ మండలం పరిధిలో గల భీం పల్లి గ్రామానికి చెందిన ఎలుగం రాజు తన కుమార్తె ఎలుగం భార్గవి చిన్నతనం నుండి చదువులో అత్యంత ప్రతిభను కనపరిచి మోడల్ స్కూల్ లో అత్యధిక మార్కులతో బాసర ట్రిపుల్ ఐటీ లో ఫ్రీ సీటును పొందిన భార్గవి మెకానికల్ ఇంజనీర్ పూర్తి చేసింది. ఈ నెల 2 వ తారీకు న గేట్ పరీక్ష రాయాల్సి ఉండగా అనుకోకుండా రోడ్డు ప్రమాదం జరిగి కాలు విరిగిన సందర్భంలో ఆపరేషన్ చేసి రాడ్ వేయటం తో గేట్ పరీక్ష రాయలేక పోయినది. తన ఉన్నత చదువులకు కోచింగ్ ఆన్ లైన్ ద్వారా నేర్చుకోవాలని పట్టుదల తో ఉన్న భార్గవి కి భారతీయ జనతా పార్టీ భీం పల్లి మండల పార్టీ అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్ తో కలిసి భార్గవి పరిస్థితిని కేంద్రమంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకెళ్లడం తో మానవతా దృక్పథంతో స్పందించిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెంటనే భార్గవి కి లాప్ టాప్ అందించారు. ఈ సందర్భంగా ఎలగం రాజు, భార్గవి మరియు కుటుంబ సభ్యులు బండి సంజయ్ కుమార్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్, మండల నాయకులు భూపతి ప్రవీణ్, భీం పల్లి బూత్ అధ్యక్షులు వాసాల సత్తయ్య, సులుగూరి శ్రీనివాస్, కుర్మిండ్ల సంతోష్, ఎగ్గొజు శ్రీనివాస్, ఆకినపెల్లి రవీందర్, చింతల రంజిత్, ఎలుగం సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా అంజిరెడ్డి విజయం



**కరీంనగర్:** కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా అంజిరెడ్డి విజయం సాధించారు. రెండో ప్రాధాన్యత ఓట్లతో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి గెలుపొందారు. మేజిక్ ఫిగర్ చేరుకోక పోయినా బీజేపీ అభ్యర్థికి వచ్చిన 78 వేల పైచిలుకు ఓట్లతో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి ముందు వరుసలో నిలిచారు. కౌంటింగ్ కేంద్రం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి కన్నీటి పర్యంతమై వెళ్లిపోయారు. కాగా, రాష్ట్రంలో రెండు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికల ఫలితాల్లో ఒకటి బీజేపీ కైవసం చేసుకోగా, మరొకటి పీఆర్‌టీయూ సొంతం చేసుకుంది. కరీంనగర్–మెదక్–నిజామాబాద్–ఆదిలాబాద్ జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీగా బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్య మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే గెలవగా, వరంగల్–ఖమ్మం–నల్లగొండ జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీగా పీఆర్‌టీయూ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డి రెండో ప్రాధాన్యత ఓట్లతో విజయం సాధించారు.

## ప్రతిపక్షం కమలమేనా?

-మొదటిపేజీ తరువాయి

ముందుకొచ్చేశారు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రధాని నరేంద్రమోదీ పట్ల నమ్మకంతో ఈ తీర్పు వచ్చిందన్నారు సంజయ్. ఈ గెలుపు టీచర్లకు, మోదీకే అంకితమన్నారు. ఇది మామూలు విజయం కాదన్నారు. దేశ వ్యాప్తంగా మేధావి వర్గమంతా మోదీ పట్ల నమ్మకంతో ఉన్నారు. బడ్జెట్‌లో ఉద్యోగులకు రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు వల్లే ఈ తీర్పు ఇచ్చారని చెప్పుకొచ్చారు. ఆనాడు కేసీఆర్ పాలనకు వ్యతిరేకంగా ఎమ్మెల్సీగా ఏవీఎన్ రెడ్డిని గెలిపించారన్నారు కేంద్రమంత్రి సంజయ్. 317 జీవోపై బీజేపీ కార్యకర్తలు చేసిన పోరాటాలు, లాఠీ ఛార్జ్ గుర్తుంచుకున్న ఉపాధ్యాయులు కొమరయ్యను గెలిపించారని తెలిపారు. హేళన చేసిన వారందరీ చెంప చెళ్లుమన్పించేలా తీర్పు ఇచ్చారన్నారు.బండి సంజయ్ చెప్పిన పాయింట్‌లో కీలకమైనది ఉద్యోగులకు పన్ను మినహాయింపు. ఎన్నికల్లో దీని ప్రభావం బాగానే కనిపించింది. ఇది ఎవరు నమ్మినా నమ్మకపోయినా ముమ్మాటికీ నిజం. ఎందుకంటే ఉపాధ్యాయులంతా ఆ పన్ను పరిధిలో వారే కావడం బీజేపీకి కలిసొచ్చింది. మొన్నటికి మొన్న ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుపుకు పన్ను సడలింపు కలిసి వచ్చిందని కొందరు ఆ పార్టీ నేతలు బలంగా చెప్పారు కూడా. ఇక్కడా అలాంటి ఫలితమే పునరావృతమైందిఇక్కడ బీజేపీ గెలిచిందని చెప్పడం కంటే.. బీఆర్ఎస్ కోటకు బీటలు పడుతున్నాయని అంటున్నారు. సింపుల్‌గా చెప్పాలంటే నార్త్ తెలంగాణలో బీజేపీ తన జోరును కొనసాగించింది. అసెంబ్లీ, లోక్‌సభ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో జోరు కొనసాగించింది. ఒకప్పుడు అక్కడ బీఆర్ఎస్ చాలా బలంగా ఉండేది. ఇప్పుడు చతకిలపడిపోయింది. ఇలాంటి ఫలితాలు వస్తాయని ముందుగానే కారు పార్టీ భావించి, ఎన్నికల నుంచి తప్పుకుంది. ఎమ్మెల్సీ ఎన్నికల ముందు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బీఆర్ఎస్ కీలక నేతలు సమావేశాలు నిర్వహించారు. తమ ఓటు బ్యాంకు ఈసారి బీజేపీకి వేయాలని సంకేతాలు ఇచ్చారనే వాదనలు సైతం లేకపోలేదు. ఈ క్రమంలో బీజేపీ గెలిచిందని మరోవైపు వినిపిస్తున్నమాట. టీచర్ ఎమ్మెల్సీపై అధికార కాంగ్రెస్ పెద్దగా ఫోకస్ చేసిన సందర్భం లేదు. బీఆర్ఎస్ తీసుకొచ్చిన జీవో 317 పై వ్యతిరేకంగా ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాడుతున్నాయి. బీజేపీ గెలుపు వెనుక ఇది కూడా ఓ కారణమని అంటున్నారు. ఈ విషయంపై అధికార కాంగ్రెస్ పార్టీ దృష్టి పెట్టింది. న్యాయ నిపుణులతో మంతనాలు చేస్తోంది. కొద్దిరోజుల్లో ఈ అంశం కూడా ఓ కొలిక్కి వచ్చే అవకాశముంది. జరుగుతున్న పరిణామాలు, ఫలితాలు చూస్తేంటే ఉత్తర తెలంగాణలో బీజేపీ క్రమంగా పాగా వేస్తుందనే చెప్పాలి.

## మంత్రి కొండా సురేఖపై సోనియా గాంధీ ప్రశంసలు.



**హైదరాబాద్:** రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీ లేఖ రాశారు. తెలంగాణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ ప్రశంసించారు. దక్షిణ కాశీగా పేరొందిన తెలంగాణలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం ఆలయంలో 42 ఏళ్ల తర్వాత ప్రత్యేక చొరవతో సురేఖ మహా కుంభాభిషేకం నిర్వహించడమే ఇందుకు కారణం. కాళేశ్వర, ముక్తీశ్వరస్వామి మహా కుంభాభిషేకం ఘనంగా నిర్వహించడం హర్షణీమంటూ మంత్రికి సోనియా లేఖ రాశారు. ఈ సందర్భంగా తనకు త్రివేణి సంగమం పవిత్ర జలాలను, ప్రసాదాన్ని పంపించినందుకు కొండా సురేఖకు లేఖ ద్వారా సోనియా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అలాగే కాళేశ్వర, ముక్తీశ్వరస్వామి స్థల విశిష్టతను, ప్రాశస్త్యాన్ని తెలియజేసినందుకు మంత్రిని అభినందించారు. కాగా, 1982లో తొలిసారి కాళేశ్వర, ముక్తీశ్వర ఆలయ జీర్ణోద్ధరణ జరిగిన సమయంలో ఇక్కడ మహా కుంభాభిషేకం నిర్వహించారు. ఆ తర్వాత మళ్లీ 42 ఏళ్ల తర్వాత ఫిబ్రవరి 7 నుంచి 10వ తేదీ వరకు మహా కుంభాభిషేకం వేడుకలను నిర్వహించారు.

## ఓపెన్ గార్బేజీల వద్ద వాయిస్ అసిస్టెన్స్ కెమెరా

**హైదరాబాద్ :** నాగార్జున హీరోగా ఆ మధ్య వచ్చిన సూపర్ సినిమాలో బ్రహ్మానందం దగ్గర అబద్ధాలు కనిపెట్టే మిషన్ ఉంటుంది. అలీని ఓ కేసులో బ్రహ్మానందం ప్రశ్నలు అడుగుతుంటాడు. ఆ సమయంలో అలీ అబద్ధం చెప్పిన ప్రతిసారి మిషన్ అరుస్తుంది. ఇలాగే, మనం రోడ్లపై చెత్త వేసిన ప్రతిసారి మిషన్ అరిస్తే ఎలా ఉంటుంది?రోడ్లపై చెత్త వేయొద్దని జీహెచ్‌ఎంసీ ఎంతగా చెబుతున్నా చాలా మంది వినిపించుకోరు. బస్సుల్లో నుంచి వెళ్తూ కొందరు కిటిల్లోనుంచే పేపర్లు పడేస్తారు. రోడ్డుపక్కన దుకాణంలో కొనుక్కుని తిని రోడ్డుపైనే అందుకు సంబంధించిన చెత్తను పడేస్తుంటారు. బైకుపై వెళ్తూ రోడ్డుపైనే చెత్తను పడేస్తూ వెళ్తుంటారు కొందరు. ఇంట్లోని చెత్తను మోసుకొచ్చి ఎక్కడపడితే అక్కడ పడేస్తుంటారు.ఇటువంటి వారందరినీ పసిగట్టి ఓ మిషన్ అరిస్తే ఎలా ఉంటుందన్న ఆలోచన జీహెచ్‌ఎంసీ అధికారులకు కూడా వచ్చింది. అంతేకాదు, రోడ్డు మీద చెత్త వేస్తే క్లిక్ మంటూ ఫోటో కూడా తీస్తుంది ఈ మిషన్. దీన్ని హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేశారు. అక్కడి ఓపెన్ గార్బేజీల వద్ద వాయిస్ అసిస్టెన్స్ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఇది విజయవంతమైతే మరిన్ని ప్రాంతాల్లోనూ ఈ వాయిస్ అసిస్టెన్స్‌ను ఏర్పాట్లు చేయనున్నారు.బంజారా హిల్స్‌లో ఓపెన్ గార్బేజీల వద్ద ఏర్పాటు చేసిన వాయిస్ అసిస్టెన్స్ కెమెరా ఎవరైనా చెత్త వేసేందుకు వస్తే ఫొటో తీస్తోంది. బంజారాహిల్స్ రోడ్ నెం. 12లోని ఎన్బీటీనగర్ లో ఓపెన్ గార్బేజీ పాయింట్ వద్ద ఏర్పాటు చేసిన వాయిస్ అసిస్టెన్స్ కెమెరా సెన్సార్.. ఎవరైనా చెత్త వేస్తే వారిని గుర్తిస్తోంది. అనంతరం వాయిస్ కంట్రోల్‌కు అది సందేశం పంపుతుంది.ఆ వెంటనే అక్కడ చెత్త వేయకూడదని తెలుగు, హిందీ, ఇంగ్లిష్ భాషల్లో మైకు అరుస్తుంది. ఈ ప్రయోగం ద్వారా బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేసేవారి సంఖ్య తగ్గుతుందని అధికారులు అంటున్నారు. ఇక్కడ చేస్తున్న ఈ ప్రయోగం విజయవంతమైతే జూబ్లీహిల్స్ సర్కిల్ 18లో కూడా వీటిని ఏర్పాటు చేయనున్నారు.ప్రస్తుతం పలు ప్రాంతాల్లో వాయిస్ అసిస్టెన్స్ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు చెప్పారు. ఎవరైనా రోడ్లపై చెత్త వేస్తే వెంటనే స్థానిక ఎస్ఎఫ్ఎ, చెత్తను సేకరించే ఆటో రిక్షా కార్మికుడికి కూడా సందేశంతో పాటు వీడియో, ఫొటో వెళ్తాయని అంటున్నారు. చెత్త వేస్తున్న వారిని దీని ద్వారా గుర్తించి ఇటువంటి పనులు చేయకూడదని చెబుతారని అన్నారు.మరోవైపు, గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ) డంపర్‌బిన్లలో చెత్త దాదాపు 75 శాతం నిండగానే అలర్ట్ చేసేలా ఆధునిక డంపర్‌బిన్లను అందుబాటులోకి తీసుకొస్తోంది. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే విధించే పెనాల్టీలకు ఇకపై ఈ చలాన్‌లను జారీ చేయనుంది. అలాగే, యూపీఐ చెల్లింపుల ద్వారానే ఆ జరిమానాలకు స్వీకరించనుంది.

## మరిపెడ మున్సిపాలిటీ

# చైర్మన్ సీటు - బీసీ లకు దక్కని చోటు

### అవకాశం కోసం ఆశావహుల ఎదురు చూపు

**షణ్ముఖ వెలుగు డోర్నకల్ ప్రతినిధి మార్చి 05:** 2018 లో మరిపెడ మేజర్ గ్రామ పంచాయతీ నుండి మున్సిపాలిటీ గా రూపాంతరం చెందింది తొలిసారి జరిగిన ఎన్నికల్లో చైర్మన్ సీట్ ఎస్టీ మహిళకు కేటాయించగా, వైస్ చైర్మన్ స్థానంలో బీసీ లకు అవకాశం కోరగా నిరాశే మిగిలింది, గడిచిన నాలుగు దశాబ్దాల కాలంగా ఒక్కసారి మాత్రమే బీసీ లకు ఉప సర్పంచ్ గా అవకాశం దక్కింది. గతంలో సర్పంచ్ గా అధిక కాలం పాటు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారే పాలించారు, 1996 కు ముందు కుడితి లక్ష్మారెడ్డి ఆయన సోదరుడు కుడితి వెంకట్ రెడ్డి లు చాలా కాలం పాటు సర్పంచ్ గా పనిచేశారు. 1996 లో జరిగిన ఎన్నికల్లో కొంపెల్లి రాంరెడ్డి విజయం సాధించారు,2001 లో జరిగిన ఎన్నికల్లో ఎస్ టి సామాజిక వర్గానికి చెందిన పానుగోత్ లక్ష్మీపతి,2006 లో ఎస్సి సామాజిక వర్గానికి చెందిన బాశిపంగు లక్ష్మి సోమన్న , 2013 లో మళ్ళీ ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన పానుగోత్ రాం లాల్ లు సర్పంచ్ గా పనిచేశారు. వెరసి మేజర్ గ్రామ పంచాయితీ పీఠం పై కూర్చునే అవకాశం బీసీ లకు దక్కలేదు. ఉప సర్పంచు గా కూడా పని చేయడానికి బీసీ లకు అవకాశం రాకుండా నాటి నాయకులు తీసుకున్న నిర్ణయాలు బీసీ నాయకుల ఆశలకు గండి కొట్టాయి. మున్సిపాలిటీ గా రూపాంతరం చెందిన తరువాత 2020 లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్ సీట్ ఎస్టీ మహిళకు కేటాయించడంతో గుగులోత్ సింధూర కుమారి చైర్ పర్సన్ గా పని చేశారు దీంతో ఇప్పటి వరకు మూడుసార్లు ఎస్టీ సామాజిక వారికీ,



ఒక్కసారి ఎస్సీ లకు అవకాశం దక్కింది. మొన్న జనవరి 26 తో పాలక మండలి పదవి విరమణ చేశారు ఎన్నికలు సమీపిస్తున్న ప్రస్తుత తరుణంలో ఈ సారి కూడా రిజర్వేషన్ లలో మార్పు ఉంటుందనే వార్తలు వస్తున్న నేపథ్యంలో బీసీ లకు అనుకూలంగా రిజర్వేషన్ వస్తుందో లేదో అనే ఉత్కంఠ అన్ని పార్టీల నేతల్లో నెలకొంది. అనధికారికంగా 30 వేల జనాభా కలిగివున్న మరిపెడ మున్సిపాలిటీ లో నిజానికి బీసీ ల జనాభే ఎక్కువ, కానీ ఇంత వరకు బీసీ లకు అప్పుడు సర్పంచ్ పదవి కానీ, మున్సిపల్ చైర్మన్ పదవి కానీ చేపట్టే అవకాశం రాలేదు ఇది నిజంగా బీసీ లకు కించిత్ నిరాశ కలిగించే అంశమే. పంచాయతీ ఎన్నికలు ముగిసిన ఆనతి కాలంలోనే మున్సిపల్ ఎన్నికలు జరిగే అవకాశం వున్నది, ఎప్పటి నుండో రాజకీయాల్లో వుంటూ చైర్మన్ కావాలనే దృఢ సంకల్పంతో పని చేస్తున్న బీసీ నాయకులు అన్ని పార్టీ ల్లో వున్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి బీసీ లకు 42 శాతం సీట్లు కేటాయిస్తామని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి ప్రకటనతో అవకాశం వస్తే చైర్మన్ పదవి దక్కించుకోవాలని బీసీ నాయకులు ఉవ్విళ్లూరుతున్నారు.ఈ సారైనా వారి కల నెరవేరాలని ఆశిద్దాం

# ఘనంగా పదవీ విరమణ కార్యక్రమం

**షణ్ముఖ వెలుగు, చిన్నం బావి మండల ప్రతినిధి మార్చి 05:** మండల పరిధి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెలగొండ లో గణిత ఉపాధ్యాయునిగా పనిచేసిన భీమ్ రెడ్డి నరసింహారెడ్డి ఇటీవల ప్రధానోపాధ్యాయుడు క్యాడర్ లో పదవీ విరమణ చేశారు. ఇట్టి కార్యక్రమం ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు జి విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో బుధవారం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను ఉపాధ్యాయ బృందం, గ్రామ రైతు కమిటీ, ముఖ్య అతిథులు, పాఠశాల తాజా, మాజీ చైర్మన్లు మరియు గ్రామస్తులు సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిన్నం బావి మరియు విపనగండ్ల మండలాల విద్యాధికారులు హాజరై ప్రసంగించారు. ప్రజా చైతన్యం మరియు ప్రపంచ మేధాశక్తి గణిత బోధన ద్వారానే సాధ్యమవుతుందని పలికారు. ఉపాధ్యాయుని నిర్విరామ కృషికి వారి వద్ద నేర్చుకున్న విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉండడమే ప్రత్యక్ష ఉదాహరణ అని పేర్కొన్నారు. అందరిలో సౌమ్యుడిగా, ఉత్తముడిగా అందరి మన్ననలు పొందిన వ్యక్తి నరసింహారెడ్డి అని ప్రత్యేకంగా ప్రశంసించారు. అలాగే ప్రైమరీ స్కూల్ మాజీ చైర్మన్ నాగరాజు మాట్లాడుతూ



పాఠశాలకు మీరు చేసిన సేవలు మరువలేనివని, విద్యార్థుల పట్ల మీరు చూపిన ప్రేమ వెల కట్టలేనిదని కొనియాడారు. విద్యార్థులు, తల్లిదండ్రులు భావోద్వేగానికి లోనయ్యారు. తన పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొని సన్మానించిన ప్రతి ఒక్కరికీ నరసింహా రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు జి విష్ణువర్ధన్ తో పాటు ఉపాధ్యాయ బృందం కరుణాకర్ రెడ్డి, జ్యోతి, శ్రీదేవి, సుజాత, రాము, వెంకటయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెన్నకేశవులు, ఉపాధ్యాయ బృందం లలితాదేవి, కవిత, శ్రీలత, భార్గవి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల సభ్యులు, అలాగే వెలగొండ గ్రామ రైతు కమిటీ సభ్యులు ఆంజనేయులు, నాగరాజు, వెంకట కృష్ణారెడ్డి, ఏబిసి చైర్మన్ ఇంద్రమ్మ, మాజీ చైర్మన్లు శివయ్య, నాగరాజు, కో ఆప్షన్ మెంబర్లు సుధాకర్, మహేశ్వర్ రెడ్డి, రాఘవేందర్ గ్రామస్థులు పాల్గొన్నారు.

# మీనాక్షి మార్క్..

-మొదటిపేజీ తరువాయి

ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీలు, ఇతర ముఖ్యనేతలందరూ రావాలని ఇప్పటికే ఆహ్వానాలు వెళ్లాయి. మీనాక్షి నటరాజన్ ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌ఛార్జిగా నియమితులైన తరవాత.. నిర్వహించబోతున్న తొలి సమీక్ష సమావేశాలు కావడంతో వీటికి ప్రాధాన్యం ఏర్పడింది.అటు గాంధీభవన్‌కు చాలామంది నేతలు క్యూకడుతున్నారు. ఎమ్మెల్యేలు ఎన్నుకునే ఎమ్మెల్సీ ఎన్నికలకు నలుగురు అభ్యర్థులను ఈ నెల 10లోగా పార్టీ ప్రకటించాల్సి ఉంది. వీటికి సంబంధించి పెద్దసంఖ్యలో నేతలు టికెట్లు ఆశిస్తున్నారు. ఈ నేపథ్యంలో కొత్త ఇన్‌ఛార్జిని ప్రసన్నం చేసుకునేందుకు, తమ పనితీరును వివరించేందుకు నేతలు గాంధీభవన్ చుట్టూ తిరుగుతున్నారు.తెలంగాణ అసెంబ్లీ ఇటీవల ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలిపింది. ఆ మేరకు కాంగ్రెస్‌లో పదవుల భర్తీ ఉంటుందని నేతలు చెబుతున్నారు. ప్రధానంగా మాల, మాదిగ వర్గాల నేతలకు ఎమ్మెల్సీ టికెట్లు, నామినేటెడ్, మంత్రి పదవుల భర్తీలో ఎస్సీ వర్గీకరణ ప్రకారం ప్రాధాన్యమిస్తారని ప్రచారం జరుగుతోంది. అటు తమకు ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వాలని రెండు సామాజిక వర్గాల నేతలు డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం.మాల, మాదిగలకు సంబంధించి.. ఒక వర్గానికి అవకాశమిస్తే మరో వర్గానికి ప్రభుత్వ సలహాదారు లేదా రాబోయే మంత్రివర్గ విస్తరణలో సర్దుబాటు చేయాలనే డిమాండ్ బలంగా వినిపిస్తోంది. ఇక బీసీలకు ఎమ్మెల్సీ టికెట్లలో రెండు ఇవ్వాలని ఈ వర్గాల నేతలు పట్టుబడుతున్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక పూర్తయితే ఏయే వర్గాలకు అవకాశం ఇస్తారనేది తేలుతుంది.ఇటు మిగిలిన సామాజిక వర్గాలకు నామినేటెడ్, మంత్రివర్గ విస్తరణ, పీసీసీ రాష్ట్ర కార్యవర్గ పదవులు ఇస్తారని జోరుగా ప్రచారం జరుగుతోంది. పీసీసీ రాష్ట్ర కార్యవర్గ కూర్పు కూడా ఈ నెల 20లోగా పూర్తవుతుందని నేతలు అంచనా వేస్తున్నారు. పార్టీ పరిస్థితులు, సమస్యలు, పరిష్కార మార్గాలపై ఆయా నేతలపై మీనాక్షి నటరాజన్ చర్చించనున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ముగియడంతో స్థానిక సంస్థల ఎన్నికలపై ఇప్పటి నుంచే ఆమె ఫోకస్ చేశారు. రాష్ట్ర స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సమావేశాలు



నిర్వహించనున్నారు. దీని తర్వాత జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు కార్యకర్తలతో భేటీ కావాలని భావిస్తున్నట్లు గాంధీ వర్గాలు చెబుతున్నాయి.స్థానిక సంస్థల ఎన్నికలు గ్రామ స్థాయిలో జరగడంతో వాటిపై తొలుత దృష్టి పెట్టినట్టు తెలుస్తోంది. గ్రామస్థాయిలో పార్టీ బలోపేతం అయితే ఓటు బ్యాంక్ చెదిరిపోకుండా ఉంటుందన్నది హైకమాండ్ ఆదేశాలు. ఆ విధంగా ఆమె అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోంది.రాష్ట్ర ఇన్‌ఛార్జిగా నియమితులైన తర్వాత మీనాక్షి నిర్వహిస్తున్న ఫస్ట్ సమీక్ష సమావేశాలు ఇవే. నేతలు సైతం వీటికే ప్రాధాన్యం ఇస్తున్నారు. మరో ఐదు ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైంది. పెద్ద సంఖ్యలో నేతలు టికెట్లు ఆశిస్తున్నారు. కొత్త ఇన్‌ఛార్జిని ప్రసన్నం చేసుకునేందుకు నేతలు సైతం సిద్ధమవుతున్నవారు.దీని తర్వాత సామాజిక వర్గాలకు నామినేటెడ్, మంత్రివర్గ విస్తరణ, పీసీసీ రాష్ట్ర కార్యవర్గ పదవులు ఇస్తారనే వార్తలు లేకపోలేదు. పీసీసీ కార్యవర్గ కూర్పు ఈ నెల 20లోగా పూర్తి అవుతుందని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. నామినేటెడ్ పదవుల్లో పెండింగ్ లో ఉన్నవాటిని భర్తీ చేయడానికి జిల్లాలవారీగా ఈనెల 10లోగా అర్హులను గుర్తించాలని ఇప్పటికే ఆదేశాలు వెళ్లాయి. దీనిపై ఇన్‌ఛార్జి మంత్రులు ఆయా వివరాలు సేకరిస్తున్నారు. మొత్తానికి పార్టీ బలోపేతంపై చాలా జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు మీనాక్షి నటరాజన్.నామినేటెడ్ పదవుల్లో మిగిలిన వాటిని భర్తీ చేయడానికి జిల్లాల వారీగా ఈ నెల 10లోగా అర్హులను గుర్తించాలని.. ఇన్‌ఛార్జి మంత్రులకు పీసీసీ ఇప్పటికే ఆదేశాలు జారీచేసింది. వారు ఆ వివరాలు సేకరిస్తున్నారు.